సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

బుధవారం । 3 । జనవరి । 2024



ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

'ఆడుదాం ఆంధ్ర' మెగా క్రీడా టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. పలు క్రీడాంశాల్లో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి.

- 8లో



అంగన్వాడీల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలం

అంగన్వాడీల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో 5వ తేదీలోపు విధులకు హాజరు కావాలని కలెక్టర్ కోరారు. - 8లో

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం
29.9 /21.6

జిల్లాలో మంగళవారం 20.2 - 30.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 7.3 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

ఎయిర్‌పోర్టులో స్నాక్‌బార్



ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన స్నాక్ బార్

కడప సిటీ : కడప ఎయిర్‌పోర్టులో ఎస్‌పీ ఎంటర్‌ప్రైజెస్ పేరిట స్నాక్ బార్‌ను సోమవారం రాత్రి డైరెక్టర్ సుజిత్‌కుమార్ పొద్దర్ ప్రారంభించారు. ట్రూజెట్ విమాన సంస్థ ఉన్న సమయంలో ఇక్కడ స్నాక్ బార్ ఉండేది. అటు తర్వాత లేకపోవడంతో ప్రయాణికులు నగరం నుంచి స్నాక్స్ తీసుకెళ్లేవారు. కడప విమానాశ్రయం నుంచి ఇండిగో విమానయాన సంస్థ ప్రస్తుతం విమానాలు నడుపుతోంది. రెండో సంవత్సరంలోకి ఈ సంస్థ అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో ఇక్కడ స్నాక్ బార్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండటంతో కడప ఎయిర్‌పోర్టు డైరెక్టర్ స్పందించి తగిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు అధికారులు జోసెఫ్, ఇండిగో విమానయాన సంస్థ అధికారులు పాల్గొన్నారు.

8న హాజరు కావాలి



కడప కోటిరెడ్డిసర్కిల్ : 2023-24 సంవత్సరానికి అప్రెంటీస్‌షిప్‌కు ఎంపికైన వైఎస్సార్ జిల్లా అభ్యర్థులు ఈనెల 8వ తేదీన కర్నూలులోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో ఉదయం 9.00 గంటలకు హాజరు కావాలని ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నజీర్ అహ్మద్ తెలిపారు. తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ, ఐటీఐ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకం, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డుల మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో రావాలన్నారు. అప్రెంటీస్‌షిప్‌కు ఎంపికైనవారి సీరియల్ నంబర్లు ఇలా ఉన్నాయి.

డీజిల్ మెకానిక్స్ - 189, 67, 164, 158, 185, 22, 32, 183, 210, 139, 104, 78, 151, 176, 204, 252, 148, 10, 196, 216, 130, 6, 53, 193, 63, 92, 76, 212, 108, 179, 194, 195, 161, 87, 137, 88, 165, 192, 95, 186, 177, 18, 56, 25, 33, 198. **మోటారు మెకానిక్** - 37, 23, 29, 20, 8, 43, 50, 38, **ఎలక్ట్రీషియన్** - 3, 56, 30, 59 **వెల్డర్** - 1, **మిషనిస్టు** - 3, 20, **ఫిట్టర్** - 8, 26, **డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్)** - 24,15

వైఎస్సార్‌సీపీ యూఎస్ఏ కో-కన్వీనర్‌గా చిల్లా కిరణ్



కిరణ్

రాజంపేట : రైల్వే కోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లెకు చెందిన చిల్లా కిరణ్ వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా యూఎస్ఏ కో-కన్వీనరుగా నియమితులయ్యాడు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులందాయి. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఈయన పార్టీ ఎన్ఆర్ఐ వింగ్‌లో కొన్నేళ్లుగా కొనసాగుతున్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తన తండ్రి చిల్లా గురివిరెడ్డి వైఎస్సార్ కుటుంబానికి విధేయుడన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, సోషల్‌మీడియా కో-ఆర్డినేటర్ సజ్జల భార్గవరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనువాసులు, ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పండుగాయల రత్నాకర్‌లకు కృతజ్ఞతలను తెలియచేశాడు.

ఇంటింటా సంక్షేమ పరవళ్లు

- బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశేష కృషి
- ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు ప్రత్యేక గౌరవం
- సామాజిక సాధికారతను చేతల్లో చూపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- నేడు రైల్వేకోడూరులో సామాజిక సాధికార బస్సు యాత్ర



సాక్షి రాయచోటి : పేదల ఇంటి తలుపుతట్టి సంక్షేమాన్ని అందించడంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పది అడుగులు ముందుకేసింది. అట్టడుగు వర్గాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు విప్లవాత్మక చర్యలే చేపట్టింది. రాజ్యాధికారం, సామాజిక న్యాయం ఇదివరకు పాలకులు మాటల్లోనే చెప్పేవారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆచరణలో చూపెట్టింది. సిఫార్సులతో నిమిత్తం లేకుండా అర్హతే ప్రామాణికంగా పేదల గడపలకు సంక్షేమం పరుగులు తీస్తోంది. సామాజిక న్యాయం పాటిస్తూ రాజకీయ ఉన్నతికి సైతం పేద వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. రాజకీయ పార్టీలలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీదేనని కరుడుగట్టిన కమ్యూనిస్టులు సైతం సామాజిక న్యాయం అమలు చేస్తున్న తీరును చూసి ఆశ్చర్యపోతున్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో సామాజిక న్యాయం జరుగుతుందని ఆయా వర్గాలు భావిస్తున్నాయి.

బలహీన వర్గాలకు పట్టం

రాష్ట్రంతోపాటు అన్నమయ్య జిల్లాలోనూ బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టం కట్టారు. రాజకీయంగానూ, ఆర్థికంగానూ వారి ఎదుగుదలకు విశేషంగా కృషి చేస్తున్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమానికి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా పెద్ద ఎత్తున ప్రయోజనాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా ఆయా వర్గాలకు సమాజంలో సమున్నత గౌరవ లభించేలా ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుండడంతో ఆయా వర్గాలు ప్రభుత్వ తీరును కొనియాడుతున్నాయి.

రైల్వేకోడూరులో బడుగులకు భారీ ప్రయోజనం

అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గానికి సంబంధించి బడుగులకు భారీ ప్రయోజనాన్ని ప్రభుత్వం అందించింది. రాష్ట్ర ప్రభుత్వం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కాపులకు సంబంధించి డీబీటీ ద్వారా రూ. 995 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 297 కోట్లు కలిపి దాదాపుగా రూ.1292 కోట్లకు పైగా ప్రయోజనాన్ని అందించింది. బీసీలకు సంబంధించి డీబీటీ ద్వారా రూ. 300 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 99 కోట్లు, ఎస్సీలకు సంబంధించి డీబీటీ ద్వారా రూ. 213 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 73 కోట్లు, ఎస్టీలకు సంబంధించి డీబీటీ ద్వారా రూ. 54 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 20 కోట్ల సొమ్ము అర్హులకు అందింది. అలాగే మైనార్టీలకు సంబంధించి డీబీటీ ద్వారా రూ. 15 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 5 కోట్లతోపాటు కాపులు, ఓసీల్లోని పేద వర్గాలను కలుపుకుని భారీ ఎత్తున ప్రభుత్వం అందించింది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయా వర్గాలకు పెద్ద ఎత్తున ఊహించని ప్రయోజనాన్ని అందించారు.

పదవుల్లోనూ అగ్రస్థానం

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ,బీసీ, మైనార్టీలతోపాటు కాపు వర్గాలకు రాజకీయ పదవులతోపాటు ఇతర పలు పదవులను కట్టబెట్టారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎస్సీ మహిళకు సంబంధించి సినిమా ఫొటోగ్రఫీ డైరెక్టర్ మొదలుకొని వక్ఫ్‌బోర్డు, ఎస్సీ కార్పొరేషన్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్లు, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, బీసీ కార్పొరేషన్, ముదిరాజ్ కార్పొరేషన్ ఇలా చెబుతూపోతే అనేక రంగాలలో పెద్దపెద్ద పదవులను అణగారిన వర్గాలకు అప్పగించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పలువురు కొనియాడుతున్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ పదవుల్లోనూ ఎస్సీ,బీసీ వర్గాలే కీలకంగా ఉన్నాయి.

బీసీ ఓట్ల కోసం టీడీపీ పన్నాగం

గతంలో తెలుగుదేశం పార్టీ చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకుందని విశ్లేషకుల అభిప్రాయం. ఆ పార్టీ బీసీల పట్ల యూజ్ అండ్ త్రో పాలసీ అమలు చేసిందని రాజకీయ విశ్లేషకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఓటుబ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వడం, తర్వాత రాజకీయాలకు వాడుకుని వదిలివేయడం పరిపాటిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. సంక్షేమంలో సమున్నత స్థానం కల్పించడంలో టీడీపీ విఫలమైందని భావన ఆయా వర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాలుగా అగ్రపీఠం దక్కడం విశేషం

సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి

– ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్: రైల్వేకోడూరులో బుధవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను, సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యాత్ర, సభ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్సు యాత్ర మధ్యాహ్నం 12 గంటలకు రాజ్‌కన్వెన్షన్ నుంచి ప్రారంభమవుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులలో యాత్ర నిర్వహించి టోల్‌గేట్ వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి సభ మొదలవుతుందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి, ప్రముఖ నటుడు ఆలీ, ఎంపీ నందిగామ సురేష్, ఎమ్మెల్సీ సురేష్, కడప మేయర్ సురేష్‌బాబు, ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంబారవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు , నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జెడ్పీటీసీ రత్నమ్మ, సుధాకర్‌రాజు, శివయ్య, ఉప సర్పంచ్ తోట శివసాయి, బండారు మల్లికార్జున, సిద్దు, రాజారెడ్డి పాల్గొన్నారు.



సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

జన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





కార్యక్రమానికి హాజరైన పింఛన్ దారులు, అవ్వాతాతలకు పెంపుదల చేసిన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తదితరులు

- అవ్వా తాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- నూతన సంవత్సరంలో వైయస్సార్ పింఛన్ కానుక రూ.3000లకు పెంపు
- కడపలో 28,859 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 8.73 కోట్లు
- డిప్యూటీ సీఎం ఎస్‌బి అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : జన సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ ఆడిటోరియంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సూర్యుడు ఉదయించక ముందే పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల గడపకు వెళ్లి తలుపు తట్టి పెన్షన్ అందించడం విప్లవాత్మకమన్నారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం నూతన సంవత్సరంలో అవ్వాతాతలకు ఇచ్చే పింఛన్‌ను రూ.3వేలకు పెంచడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజా సంకల్ప యాత్రలో అవ్వ తాతల కష్టాలను దగ్గరుండి చూసి, కన్నీటి గాథలను విన్నారన్నారు. గత పాలకులు దిగిపోయే 6 నెలల ముందు ఇచ్చిన పెన్షన్ల సంఖ్య 39 లక్షలయితే నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందిస్తున్న పెన్షన్లు దాదాపు 87 లక్షలకు పైమాటేనని అన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్న, కరోనా కష్టాలు వెంటాడినప్పటికీ అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు, దివ్యాంగులకు, దీర్ఘ వ్యాధిగ్రస్తులకు ముఖాల్లో ఆనందం చూడాలన్న తపనతో ఏటా రూ.19 వేల కోట్లు పెన్షన్ల ఖర్చు చిరునవ్వుతో ఈ ప్రభుత్వం అందించడం జరుగుతోందన్నారు. పెన్షన్లను క్రమంగా మూడు వేలకు వరకు పెంచుతామన్న మాటకు, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ నూతన సంవత్సర శుభదినాన ప్రస్తుతం ఇస్తున్న రూ.2750కి మరో రూ.250 పెంచుతూ నెలకు రూ. 3000లుగా చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతోందని, ఒకవేళ పెన్షన్లు అందుకోవడంలో ఏమైన ఇబ్బందులు తలెత్తితే మీ గ్రామ, వార్డు వలంటీర్ లేదా గ్రామ వార్డు సచివాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎం. వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో సంక్షేమం, అభివద్ధి రెండు కళ్లుగా ముందుకు వెళ్తోందని అన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించి మళ్లీ ఈ ప్రభుత్వమే వచ్చేందుకు ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం వైఎస్ పింఛన్ కానుక పోస్టర్లను ఆవిష్కరించారు. లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం ఎస్. బి. అంజాద్ బాషా చేతులమీదుగా పంపిణీ చేశారు. అలాగే ప్రేరణ పుస్తకాన్ని ఆవిష్కరించి 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, డిప్యూటీ మేయర్లు ముంతాజ్ బేగం, నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు కె. సూర్యనారాయణ రావు, సానపురెడ్డి శివకోటిరెడ్డి, షఫీ, షంషీర్, అజ్మతుల్లా, ఆ పార్టీ నాయకులు ఎస్. సుబ్బారెడ్డి, సుభాన్ బాషా, తోటక్రిష్ణ, బండి ప్రసాద్, లక్ష్మయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



జగనన్న ఆరోగ్య సురక్ష సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కుమార్

కడప రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష-2లో భాగంగా వైద్య శిబిరాల్లో లభించే మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ పథకం స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ కేవీఎస్ఎస్ అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాలు ప్రారంభమైన సందర్భంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు అధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరకుమార్, డాక్టర్ నాగభూషణ్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష-2

జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ వైద్య శిబిరాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో 17 మండలాల్లోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో 17 వైద్య శిబిరాలు జరిగాయి. ఈ మెడికల్ క్యాంపుల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కేవీఎస్ఎస్ అనిల్‌కుమార్ పలు వైద్య శిబిరాలను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి వెంకన్న సాక్షిగా
ఎవిస్ హాస్పిటల్స్ వైద్య సేవల విస్తరణ
డాక్టర్ పీ. విజయ్ కుమార్
అత్యుత్తమ వైద్య సేవలు అందించెదరు
MBBS, DNB, FMAS, DMAS, FALS, FAIS.
Varicose veins specialist & Minimal Invasive Surgeon
తేది: 4-1-2024, 11-1-2024, గురువారం తిరుపతిలో
మ.12.00 గం.ల నుండి సా. 4 గం. ల వరకు
దిగువ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటారు
అంకుర హాస్పిటల్
నెం. 19-3-14/యస్, వార్డు నెం. 19, బ్లాక్ నెం.3, పి & టి. కాలనీ, రేణిగుంట రోడ్డు, తిరుపతి.
అపాయింట్‌మెంట్ కోసం
9989527715

రైతుల పక్షపాతి సీఎం వైఎస్ జగన్



కాశినాయన: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ అవినాష్‌రెడ్డి



కలసపాడు: లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రారంభోత్సవంలో ఎంపీ

కాశినాయన : రైతుల పక్షపాతి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్‌అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగనపల్లె సమీపంలోని తెలుగు గంగ ఎడమ కాలువ నుండి వరికుంట్ల చెరువుకు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల లోపల పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని అభ్యర్థించారు. కడప పార్లమెంటరీ అధ్యక్షులు, కడప మేయర్ కె.సురేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ బాటలో నడుస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడారు. అంతకుముందు కార్యకర్తలు, అభిమానులు ఎంపీ అవినాష్ రెడ్డి తదితరులను ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, ఏపీ ఫుడ్‌కమిషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ రమణారెడ్డి, బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కలసపాడు : రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దూలంవారిపల్లె వద్ద బ్రహ్మంసాగర్ ఎడమ కాలువ నుంచి రూ.16.54 కోట్లతో చేపట్టనున్న లిఫ్ట్‌ఇరిగేషన్ పనులకు ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు ఉప ఎన్నిక ప్రచారంలో నాలుగు గ్రామాల ప్రజలు మెట్ట ప్రాంతమైన రెడ్డిపల్లె, రామాపురం, తెల్లపాడు, తంబళ్ళపల్లె గ్రామాల రైతులు తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందించాలని అప్పట్లో తనను కోరారని, ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ పనులను 45 రోజుల్లో పూర్తి చేసి 3500 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ బ్రహ్మంసాగర్‌కు 17 టీఎంసీలు నీరు నింపి నియోజకవర్గంలోని 7 మండలాలకు 1.20 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నామన్నారు. ఇటీవల బ్రహ్మంసాగర్ కట్ట లీకేజీకి రూ.50 కోట్లతో డయాఫ్రంవాల్ బిగించారని తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌బాబు, రాష్ట్ర ఉద్యానవనశాఖ సలహాదారు సంబటూరుప్రసాద్ రెడ్డి, కుడా చైర్మన్ సింగసానిగురుమోహన్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు డి.ఆదిత్యరెడ్డి, పీఆర్ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, ఏపీ ఫుడ్‌కమిషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాప్‌రెడ్డి, సోషల్‌వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులిసునీల్ కుమార్, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, రొండామల్లికార్జునరెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్
Andhra Pragathi Grameena Bank
మా ప్రియమైన ఖాతాదారులకు మరియు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
స్పెషల్ ఎడిషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్
ప్రగతి కుబేర్
444 రోజులు

సాధారణ ప్రజానీకం	7.50%
వార్షిక రాబడి	7.71%
వృద్ధులు	8.00%
వార్షిక రాబడి	8.24%
వయోవృద్ధులు (>80 సం.లు)	8.25%
వార్షిక రాబడి	8.51%

మహిళలకు 0.05% వడ్డీ అధికం

వయోవృద్ధులు (>80 సం.లు)

1 సంవత్సరం	* 7.85%
వార్షిక రాబడి	8.08%
1 సం. పైనుండి 3 సం.లు లోపు	* 7.90%
వార్షిక రాబడి	8.14%

* Terms & Conditions Apply
MB ద్వారా e-FD తెరచుటకు QR కోడ్‌ను స్కాన్ చేయండి.
92669 21358
Toll Free 08554 - 360111
www.apgb.in
కనీస డిపాజిట్ సొమ్ము ₹ 10,000/-
గరిష్ఠ డిపాజిట్ సొమ్ము Below ₹ 1 Crore
అన్ని డిపాజిట్ ఖాతాలు మా 551 శాఖలలో, 882 బిసి పాయింట్లలో మరియు ఆన్‌లైన్ విధానంలో మొబైల్ బ్యాంకింగ్ ద్వారా తెరవబడతాయి.

క్లుప్తంగా

అక్రమ మద్యం పట్టివేత



అక్రమ మద్యం బాటిళ్లను చూపుతున్న సీఐ చాంద్ బాషా, సిబ్బంది

వేంపల్లె : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా తెలిపారు. మంగళవారం తమకు అందిన సమాచారం మేరకు దాడి నిర్వహించామన్నారు. కుమ్మరాంపల్లె గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఎస్.రమణ వద్ద ఉన్న 9 అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కిరణ్, ఓంశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ రోషన్

సింహాద్రిపురం : బలపనూరు గ్రామ సమీపంలోని రోడ్డులో చిల్లర అంగడిలో ఉన్న అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎస్.కె.రోషన్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమకు అందిన సమాచారంతో దాడి నిర్వహించామన్నారు. 8 అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

అంగన్వాడీల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలం

- ఈనెల 5వ తేదీలోపు విధులకు హాజరు కావాలి
- కలెక్టర్ విజయరామరాజు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్ : 'రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించింది. పలు డిమాండ్లు ఆమోదించిన నేపథ్యంలో సమ్మె విరమించి ఈనెల 5వ తేదీలోపు విధులకు హాజరు కావాలి' అని కలెక్టర్ విజయరామరాజు కోరారు. అయినప్పటికీ మొండిగా సమ్మెను కొనసాగిస్తే శాఖాపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు 11 డిమాండ్లతో గతనెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లారన్నారు. మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఆర్థిక శాఖ పలు దఫాలుగా చర్చలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కొన్ని డిమాండ్లను అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు జీఓలను జారీ చేసిందన్నారు. అలాగే ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అద్దెలు, కూరగాయలు, పోపు దినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ చార్జీలు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని వివరించారు.

- అంగన్‌వాడీ హెల్పర్‌ను అంగన్‌వాడీ వర్కర్‌గా పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ జీఓ నంబర్ 44ను జారీ చేశారన్నారు.
- అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు ఒకసారి టీఏ, డీఏ, హెల్పర్లకు ద్వైమాసిక టీఏ, డీఏ, క్లెయిమ్ చేసేందుకు మెమో జారీ చేశారని పేర్కొన్నారు. ఇవి జారీ చేసిన తేదీ నుంచి అమలులోకి వస్తాయన్నారు.
- అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల కొనసాగింపునకు గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా నిర్ణయించి, సేవా ముగింపు ప్రయోజనం రూ.1,00,000, అలాగే మరో రూ.40,000 అందించడానికి జీఓ జారీ చేసిందన్నారు.
- అద్దెలు, పరిపాలనా ఖర్చులు, ఏడబ్ల్యూసీల నిర్వహణ కోసం బడ్జెట్ విడుదల చేశారన్నారు.
- 2019 నుంచి అంగన్వాడీ వర్కర్ల జీతాలను రూ.11,500లకు, మినీ అంగన్వాడీ జీతాలను రూ.7,000, హెల్పర్ల జీతాలను రూ.7,000లకు ప్రభుత్వం పెంచిందన్నారు.
- 2013 నుంచి అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్‌వైజర్లుగా పదోన్నతులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా పదోన్నతులు ఇచ్చి 560 గ్రేడ్- 2 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేశారన్నారు.
- సూపర్‌వైజర్ పోస్టులకు పరీక్షలు రాసేవారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ వారికి అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీంతో 9 ఏళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఎక్కువ మంది పోటీపడే అవకాశం ఏర్పడిందన్నారు.
- అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను అర్హులుగా గుర్తించి వారికి డీబీటీ ద్వారా రూ.1,313 కోట్లు అందించారన్నారు.
- నవరత్నాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వర్తింప చేస్తోందన్నారు.
- ఈ ఏడాది నుంచి అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత బీమాను కూడా వర్తింపజేస్తున్నారన్నారు. ప్రమాద బీమాగా రూ. 2 లక్షల వరకూ చెల్లిస్తారని తెలిపారు.
- గర్భిణులు, బాలింతలు, పిల్లలకు గతంలో మాదిరిగా వండి ఇచ్చే ఇబ్బంది లేకుండా టేక్ హోమ్ రేషన్ పద్ధతిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. దీనివల్ల వారికి పనిభారం తగ్గడమే కాకుండా పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించే మార్గాలను అంగన్వాడీలకు అందిస్తూ 2023 నుంచి ప్రభుత్వం డ్రై రేషన్ అందిస్తోందని తెలిపారు.
- అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలకు ఆటంకం ఏర్పడినందున గర్భిణులు, పాలిచ్చే స్త్రీలు, చిన్న పిల్లలు, అణగారిన వర్గాల ప్రయోజనాల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేశామన్నారు.
- ప్రభుత్వం ముఖ్యమైన కోర్కెలకు ప్రాథమికంగా ఆమోదం తెలిపిందన్నారు. మిగిలిన కోరికలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. సమ్మె వల్ల బాలింతలు, గర్భిణులు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరారు.
- ఇకనైనా సమ్మె విరమించి ఈనెల 5వ తేదీలోపు విధులకు హాజరు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కడప సెవెన్‌రోడ్స్ : ఈ విద్యా సంవత్సరం టెన్త్ పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ విజయరామరాజు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, మనబడి 'నాడు నేడు' ఫేస్–2 పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. పదవ తరగతి సిలబస్ త్వరగా పూర్తి చేసి రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు.

గత ఏడాది టెన్త్ లో వచ్చిన ఫలితాలను బేరీజు చేసుకుని, ఫలితాలు తక్కువ వచ్చిన సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఏవైనా లోటుపాట్లుంటే సవరించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపించకుండా విద్యాశాఖ అధికారులు, వైద్యాధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నాడు నేడు పనుల్లో ఎక్కడైనా అసంపూర్తిగా ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన

మండల తహసీల్దార్ల సహకారంతో ఇంజినీరింగ్ టీమ్‌తో కలిసి తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. రాంప్‌లు. లైట్లు, ఫ్యాన్లు, మంచినీరు, టాయిలెట్లు, కిటికీలు, తలుపులు వంటి వసతులు ఉండాలన్నారు. సమావేశంలో ఎస్ఎస్ఏ పీఓ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో పురోగతి సాధించాలి

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ విజయరామరాజు, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న క్రికెట్ స్టేడియం, నల్లపురెడ్డిపల్లె రోడ్డులో ఉన్న అరటి కోల్డ్ స్టోరేజ్ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో అన్ని శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశులు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ సిద్దారెడ్డి, మోడల్ టౌన్ ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవశకం

బడి రూపురేఖలు మారాయి



మేము బద్వేలు పట్టణంలోని 7వ వార్డులో గల కాపువీధిలో నివసిస్తున్నాము. నా భర్త తోపుడుబండిపై బొరుగుల మిక్చర్ వ్యాపారం చేయడం ద్వారా జీవనం సాగిస్తున్నాము. నా కుమారుడు అస్లామ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. గతంలో పిల్లవాడి చదువుకు సంబంధించిన పుస్తకాలు, బ్యాగు తదితరాలకు వేలల్లో డబ్బు ఖర్చయ్యేది. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగా జగనన్న వచ్చాక ప్రతి ఏటా అమ్మఒడి కింద ఇచ్చే రూ.15 వేలు సాయం మాకెంతో ఆసరాగా నిలుస్తోంది. అలాగే గతంలో కంటే బడి రూపురేఖలు కూడా బాగుపడ్డాయి. కార్పొరేట్ స్కూళ్ల తరహాలో బడిని మార్చేశారు. జగనన్నకు ధన్యవాదాలు.

- పఠాన్‌పర్వీన్, కాపువీధి, బద్వేలు

ధ్రువీకరణ పత్రాలు మంజూరు



మా గ్రామ సచివాలయ వలంటీరు వచ్చి నా ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు తీసుకుని మా సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేయించారు. దీంతో నాకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఉచితంగానే వచ్చాయి. గతంలో మా పిల్లల చదువుల నిమిత్తం వీటి కోసం తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఉచితంగా ఇంటికే తెచ్చి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది.

- కోటా లక్ష్మీదేవి, ఉప్పటూరు కాలని, అట్లూరు మండలం

ఇంటిపై నుంచి జారి పడి వ్యక్తి మృతి

కడప అర్బన్ : కడప నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళ వీధిలో నివాసం ఉంటున్న రవికుమార్ (45) ఈనెల 1వ తేదీన తాను నివాసం ఉంటున్న ఇంటిపై నుంచి జారిపడి మృతి చెందాడు. రోజు మాదిరిగానే హమాలీ పనిచేసుకుని ఇంటికి మధ్యాహ్నం మద్యం తాగి వచ్చాడు. తాను అద్దెకు ఉంటున్న ఇల్లు రెండవ అంతస్తులో ఉండటంతో, అక్కడున్న పిట్టగోడ నుంచి జారి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య అరుణ, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కడప టూటౌన్ ఎస్ఐ సంజీవరాయుడు కేసు నమోదు చేశారు.

ఉద్యోగ ప్రకటన

ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల
క్రిష్ణంపల్లె – 516175, దువ్వూరు, వై.యస్.ఆర్.కడప జిల్లా

ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉన్నత న్యాయస్థానం సిసి నెంబరు 1114/2022 ఇన్ డబ్ల్యు.పి.నెం.1227/2014 నందు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారము జిల్లా విద్యాశాఖాధికారి గారు అనుమతి మంజూరు చేసినారు కావున పై ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ క్రింద తెలుపబడిన ఎయిడెడ్ ఉద్యోగముల కొరకు విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను 03.01.2024వ తేది నుండి 09.01.2024 వరకు ఆహ్వానించడమైనది. అభ్యర్థులు తమ దరఖాస్తులను 09.01.2024వ తేది సాయంత్రం 5.00 గంటల లోపల పాఠశాల కరస్పాండెంట్ గారికి నేరుగా గాని పోస్టు ద్వారా కాని పంపవలయును. అభ్యర్థి తమ విద్యార్హతలకు సంబంధించి వ్యక్తిగత వివరములు 2 పాస్‌పోర్ట్ ఫోటోలు మరియు విద్యార్హత నకళ్లను గెజిటెడ్ అధికారిచే ధృవీకరించి (Attestation) దరఖాస్తుకు జత చేయవలయును.

Name of The Post	No. of Vacancy	Roster Point	
Secondary Grade Teacher	04	BC-A-1 OC-2 SC-1	TET పాస్‌అయిన అభ్యర్థులకు మాత్రమే
Hindi Pandit Grade-1	01	OC Single Solitary	

కరస్పాండెంట్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Single Sitting : 10th, 12th, BA, B.Com, B.Sc, MA, MCom, MSc, MBA, BBA, BCA BTECH, DIPLOMA, AGRICULTURE, PHARMACY, NURSING (for drop outs/ Backlogs) from UGC recognised Universities CALL : FCC: 1800-570-3344 [R-221]

బంగారం కొనబడును
■ మీబంగారం,వెండి,డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్ షిఫ్టింగ్(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647 [V- 6362]

CHANGE OF NAME
■ I, Venkadhara Sumalatha R/o. 15-489-2 UP Balajinagar-2, Proddatur, Kadapa Dist, AP Now I Changed my name as Vankadara Sumalatha Devi W/o. Vankadara Hareesh [H-1249652]

LAND FOR SALE
■ కలికిరి మదనపల్లి హైవే నుండి 5 KM దూరంలో JNTU Eng. College నుండి 5 KM దూరంలో సైనిక్ స్కూల్ నుండి 4 KM దూరంలో అన్ని పంటలకు అనుకూలమైన మంచి నీటి వసతి గల వ్యవసాయ భూమి పొలం 70 ఎకరాలు అమ్మబడును. ✆ 9440271459, 9133338628. [T-4824]

WANTED
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926 [G-8421]

■ సెక్యూరిటీగార్డ్స్: హెల్పర్స్, హౌస్ కీపింగ్, డ్రైవర్స్, నర్సింగ్, A.N.M, G.N.M అటెండర్స్, డేటా స్కానింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్ సెల్ నెం: 7993333665 [H-777453]

■ ప్రముఖ బ్యాటరీల సంస్థ నందు పనిచేయుటకు ASM, అకౌంటెంట్ (లేడీస్), హెల్పర్స్, మరియు డ్రైవర్స్ కావలెను. సంప్ర: 7981121926, 9985988063 [H-777454]

■ Wanted Telecallers: కడపలో పనిచేయుటకు అనుభవం కలిగిన Telecallers కావలెను. Call: 7095150965 [H-1249653]

■ కప్పల్లెన్సీ కాదు.VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 -40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. 7995984445 [HA-1058]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం జీ.18K.ఫోన్ 9640258899/9640468899. [HA-1041]

■ నిరుద్యోగులకు శుభవార్త: కడప జిల్లాలో మా సంస్థలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. జీ:14వేలు+DA6వేలు+రూం, భోజనంఫ్రీ. అ:7th-డిగ్రీ, ITI, డిప్లొమా, కడప. 9502400850 [L-822289]

■ ఆఫీస్‌బాయ్,ప్యాకింగ్‌హెల్పర్,సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్, ఫీల్డ్‌ఆఫీసర్,రాజీవ్‌పార్క్‌దగ్గర, బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో. A:25 to 40, ESI, PF,4 Week Off కడపలో కలదు. 8688220789. [T-1252005]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అనుమానాస్పద స్థితిలో బాలుడి మృతి



మృతి చెందిన అనిమేష్

వల్లూరు : మండల కేంద్రమైన వల్లూరులో మంగళవారం అనిమేష్ (16) అనే బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని కొప్పోలు ఎస్సీ కాలనీకి చెందిన క్రిష్ణ కుమారుడు అనిమేష్ సోమవారం సాయంత్రం కడపకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లాడు. రాత్రి ఇంటికి రాలేదు. కాగా మంగళవారం వల్లూరులోని ఈద్గా సమీపంలో గల పొలాల్లో ఉన్న వేప చెట్టుకు ఒక బాలుడు ఉరి వేసుకుని మృతి చెంది ఉండగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో క్రిష్ణయ్య అక్కడికి చేరుకుని మృతుడు తన కుమారుడు అనిమేష్‌గా గుర్తించారు. కమలాపురం సీఐ రామ క్రిష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా తన కుమారుడి మృతిపై తనకు అనుమానాలు వున్నాయని మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మోహన్ రావు తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని యువకుడి మృతి



కడప కోటిరెడ్డిసర్కిల్ : సిద్దవటం మండలంలోని మాధవరం–1 గ్రామ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని యువకుడు (30) రైలు కిందపడి మృతి చెందాడని కడప రైల్వే ఎస్ఐ రామరాజు తెలిపారు. తెల్లవారుజామున తిరుపతి వైపు వెళ్లే రైలుకింద పడి మృతి చెందినట్లు భావిస్తున్నామన్నారు. ఇది ఆత్మ హత్యా లేదా ప్రమాదవశాత్తు మృతి చెందాడా అనేది తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించామన్నారు.

పేట్రేగిపోయిన అల్లరి మూకలు

- బీరు సీసాలు, కత్తులతో స్వైర విహారం
- ఇరువురికి తీవ్ర గాయాలు



సంఘటనను గురించి తెలుసుకుంటున్న పోలీసులు

చెన్నూరు : చెన్నూరు గాంధీ నగర్‌లో గంజాయి, మద్యం మత్తులో అల్లరిమూకలు పేట్రేగిపోయారు. బీరు బాటిళ్లు, కత్తులతో పరస్పరం దాడి చేసుకోవడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా.. మంగళవారం సాయంత్రం కొంతమంది యువకులు చెన్నూరు చర్చి ప్రాంతంలో మద్యం సేవించారు. ఇదే సమయంలో ఇరువర్గాలుగా విడిపోయి బీరు సీసాలు, కత్తులతో దాడులు చేసుకున్నారు. అంతేకాకుండా గ్రామంలో కత్తులు పట్టుకొని తిరగడంతో జనం భయభ్రాంతులయ్యారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో అల్లరిమూకలు తిష్టవేసి అరాచకం సృష్టిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై ఎస్ఐ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ గొడవలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అయితే వారికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించామని తెలిపారు.

ఉత్సాహంగా సాగుతున్న 'ఆడుదాం ఆంధ్ర'



'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కడప స్పోర్ట్స్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' మెగా క్రీడా టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. డిసెంబర్ 26న ప్రారంభమైన ఈ క్రీడాపోటీల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో గ్రామ/వార్డు సచివాలయ స్థాయిల్లో పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. సచివాలయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులందరికీ క్రీడాదుస్తులు పంపిణీ చేయడంతో మంగళవారం నిర్వహించిన పోటీలు క్రీడాదుస్తులతో మరింత ఆకర్షణీయంగా సాగాయి. జిల్లాలోని పలు మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు నిర్వహించగా, ఎంపీడీఓలు, ఫిజికల్ డైరెక్టర్లు పోటీలను పర్యవేక్షించారు.

పశువులకు టీకాలు తప్పనిసరి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధికారులు

కడప ఎడ్యుకేషన్ : జిల్లాలోని రైతులందరూ తమ పశువులు, ఆవులు, గేదెలకు తప్పకుండా టీకాలను వేయించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శారదమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పోస్టర్‌ను కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు, ఏపీ ఎంఐపీ జిల్లా ప్రాజెక్టు అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ దుర్గాప్రసాద్, ఆత్మ పీడీ విజయలక్ష్మిలతో కలిసి ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ ఉచిత టీకా కార్యక్రమం జిల్లాలో ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లాకు 4,00,700 డోసులు టీకా సరఫరా అయిందన్నారు. ఈ టీకాను పశువులు, గేదెలు, ఆవులకు వేయడం వల్ల గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుందన్నారు.

గేదెను ఢీకొని వ్యక్తి మృతి

బి.కోడూరు : మండలంలోని కొండంపల్లె గ్రామానికి చెందిన యాసాని వెంకటసుబ్బయ్య (70) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతూ గేదెను ఢీకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే వెంకటసుబ్బయ్య, అతని కుమారుడితో కలిసి సోమవారం రాత్రి పొద్దుపోయాక ఓ పని నిమిత్తం బద్వేలుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. బద్వేలు – పోరుమామిళ్ల మెయిన్ రోడ్డులో గల రాఘవరెడ్డిపేట వద్ద గేదె అడ్డురావడంతో గేదెను తగులుకుని కిందపడ్డారు. ఈ ప్రమాదంలో వెంకటసుబ్బయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వెంకటసుబ్బయ్యను బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. బి.కోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహం కోసం రెండో రోజు గాలింపు

పెద్దతిప్పసముద్రం : చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం కోసం రెండోరోజు మంగళవారం కూడా గాలింపు చర్యలు చేపట్టారు. స్థానిక దళితవాడకు చెందిన గంగాధర్ (23) సోమవారం చేపలు పట్టేందుకు సమీపంలోనే ఉన్న తిప్పరాయ చెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతైన విషయం విదితమే. మృతదేహం కోసం ములకలచెరువు ఫైర్ అధికారులు రెస్క్యూటీంతో మంగళవారం గాలించినా ఫలితం లేదు. పురాతన కాలం నాటి పాతాళభైరవి ఇనుప చువ్వలతో కూడా ప్రయత్నించారు. సర్పంచ్ తమక శంకర్ కర్ణాటక రాష్ట్రం నుంచి నీటి లోపల మృతదేహం ఆచూకీ తెలియజేసే కెమెరాలను తెప్పించారు. వాటిని నీటి లోపల వదలగా మృతదేహం ఉన్న స్థలం గుర్తించే సమయానికి బ్యాటరీ చార్జింగ్ అయిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైంది.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లె : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మదనపల్లెలో జరిగింది. కమ్మవీధికి చెందిన కాలేషా కుమారుడు ఎం.ఎస్.దావూద్(39) పాలకోవా వ్యాపారంతో పాటు నెలవారీ చిట్టీలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తుండేవాడు. వ్యాపార నిర్వహణలో భాగంగా పలుచోట్ల అప్పులు చేయడంతో భారం పెరిగింది. ఈ క్రమంలో మద్యం, ఇతర వ్యసనాలకు బానిసయ్యాడు. ఇంట్లో తరచూ భార్యతో గొడవ పడేవాడు. ఈ నేపథ్యంలో మానసిక ఆందోళనకు లోనై పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. సోమవారం రాత్రి భార్య సమియాతో గొడవపడ్డాడు. దీంతో ఆమె సోదరుని ఇంటికి వెళ్లింది. మంగళవారం ఇంట్లో ఎవరూ లేకపోవడంతో నిద్రమాత్రలు మింగి దావూద్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె : కుటుంబ సమస్యల కారణంగా ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పట్టణంలో జరిగింది. కమ్మగడ్డవీధికి చెందిన సుబ్రమణ్యం కుమారుడు కె.ఎస్.బాబు(32) కుటుంబ సమస్యల కారణంగా మద్యంలో నిద్రమాత్రలు కలుపుకుని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి!

1. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు 11 డిమాండ్లతో 12.12.2023 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్య కార్యదర్శి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఆర్థిక శాఖ వివిధ స్థాయిలలో ప్రభుత్వం అనేక దఫాలుగా చర్చలు చేసిన తరువాత, ప్రభుత్వం కొన్ని డిమాండ్లను అంగీకరించింది, తదనుగుణంగా ప్రభుత్వం G.O లను జారీ చేసింది మరియు అందరికీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న అద్దెలు, కూరగాయలు, పప్పు దినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు మరియు నిర్వహణ ఛార్జీలు విడుదల చేయడం జరిగింది.
   a) అంగన్‌వాడీ హెల్పర్‌ను అంగన్‌వాడీ వర్కర్‌గా పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ 20.12.2023 తేదీన జి.ఓ.ఎం.ఎస్.నెం.44 జారీ చేయబడింది.
   b) అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు ఒకసారి TA/DA మరియు అంగన్‌వాడీ హెల్పర్‌లకు ద్వైమాసిక TA/DA క్లెయిమ్ చేయడానికి మెమో నం.2303564/2023/PROG-I-A1,dt.20.12.2023 జారీ చేయబడింది. ఈ ఆదేశాలు జారీ చేసిన తేదీ నుంచి అమలులోకి వస్తాయి.
   c) అంగన్‌వాడీ వర్కర్లు & హెల్పర్‌ల కొనసాగింపుకు గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా నిర్ణయించి, సేవా ముగింపు ప్రయోజనం రూ.1,00,000/- మరియు రూ.40,000 అందించడానికి జి.ఓ.ఎం.ఎస్.నెం.47, తేది 20.12.2023 జారీ చేయబడింది.
   d) అద్దెలు (Rs. 66.54 Crs) పరిపాలనా ఖర్చులు (నీరు విద్యుత్ ఛార్జీలు, చీపుర్లు, ఫినాయిల్ మొదలైనవి) (Rs. 7.81 Crs) మరియు AWCల నిర్వహణ (చిన్న మరమ్మతులు) రూ.6.36 Crs) కోసం బడ్జెట్‌లు విడుదల చేయబడ్డాయి.
2. అంతేకాకుండా 2019 నుండి
   a) అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను రూ.11,500/-లకు, మినీ అంగన్వాడీ జీతాలను రూ.7,000/-కు, అంగన్‌వాడీ హెల్పర్ల జీతాలను రూ.7,000/-కు పెంచింది.
   b) 2013 నుంచి అంగన్‌వాడీల కార్యకర్తలకు, సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు ఇవ్వలేదు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ప్రమోషన్లు ఇచ్చి 560 గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది.
   c) ఇదే సందర్భంలో ఈ సూపర్‌వైజర్ పోస్టులకు పరీక్షలు రాసేవారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ వారికి అనుకూల నిర్ణయం తీసుకుంది. దీంతో 9 ఏళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఎక్కువ మంది పోటీపడే అవకాశాన్ని కల్పించడం జరిగింది.
   d) అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను అర్హులుగా గుర్తించి వారికి డీబీటీ ద్వారా రూ.1,313 కోట్లు అందించడం జరిగింది. నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ తదితర పథకాలను వారికి వర్తింప చేస్తోంది.
   e) ఈ ఏడాది నుంచి అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత బీమాను కూడా వర్తింపు చేస్తోంది. ప్రమాద బీమాగా రూ.2 లక్షల వరకూ చెల్లించడం జరుగుతోంది.
   f) గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు గతంలో మాదిరిగా వండి ఇచ్చే ఇబ్బంది లేకుండా టేక్ హోమ్ రేషన్ పద్ధతిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. దీనివల్ల వారికి పనిభారం తగ్గడమే కాకుండా పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించే మార్గాలను అంగన్‌వాడీలకు అందిస్తూ 2023 నుంచి ప్రభుత్వం డ్రై రేషన్ అందిస్తోంది.
3. జాతీయ ఆహార భద్రతా చట్టం (NFSA), 2013 నిర్దేశించిన విధంగా ప్రతి గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లికి బిడ్డ పుట్టిన 6 నెలల వరకు మరియు 7 నెలల నుండి 6 సంవత్సరాల వయస్సు గల ప్రతి బిడ్డకు (పౌష్టికాహార లోపంతో బాధపడే వారితో సహా) సప్లిమెంటరీ న్యూట్రిషన్ అందించడం తప్పనిసరి. వారి సంబంధిత అంగన్‌వాడీ సెంటర్లో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు అనుబంధ పోషకాహారం అన్ని పనివేళల్లో అందించాలి. ICDS పథకం కింద సప్లిమెంటరీ న్యూట్రిషన్, క్యాలెండర్ సంవత్సరంలో కనీసం 300 లేదా నెలలో సగటున 25 రోజులు అనగా, ఉదయం స్నాక్స్, వేడిగా వండిన భోజనం (HCM) మరియు టేక్ హోమ్ రేషన్‌గా అందించాలి.
4. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం యొక్క లక్ష్యాలు గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు, 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు మరియు 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలకు నిరంతరం పోషకాహార సహాయాన్ని అందజేయడం. AWWలు & AWHలు సమ్మె వలన వారి విధులకు హాజరు కాకపోవడం వలన, పోషకాహార కిట్‌లు, THR మరియు గుడ్లు & పాలు మరియు పంపిణీ చేయబడిన సప్లిమెంటరీ న్యూట్రిషన్ (SNP) లబ్ధిదారులకు లేదు. అంతేకాకుండా, గర్భిణీలు & పాలిచ్చే తల్లులు & 06 నెలలు–6 సంవత్సరాల పిల్లలను ఆరోగ్య శాఖ ANM సమన్వయంతో అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ పెరుగుదల/ఆరోగ్య పారామితులపై పర్యవేక్షణ జరగటం లేదు.
5. పైన పేర్కొన్న అంశాల దృష్ట్యా, అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలకు ఆటంకం ఏర్పడినందున, గర్భిణులు & పాలిచ్చే స్త్రీలు, చిన్న పిల్లలు మరియు అణగారిన వర్గాల యొక్క ప్రయోజనాల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరియు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయడం జరిగింది.
6. పిల్లలకు మరియు గర్భవతులు మరియు బాలింతలకు ఎలాంటి అంతరాయం లేకుండా పోషకాహారాన్ని అందించటానికి, అంగన్‌వాడీ సెంటర్లను నిర్వహించటానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడానికి జివిడబ్ల్యువి & విఎస్‌డబ్ల్యుఎస్ (లేదా) సెర్ప్ (లేదా) రెండింటి కలయికతో కూడిన గ్రామ సంస్థల యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నాము.
7. క్యాబినెట్ మంత్రుల గ్రూపు, చీఫ్ సెక్రటరీ, ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారులు మీతో పలు దఫాలుగా చర్చించి, సమ్మెను విరమించుకోవలసినదిగా విజ్ఞప్తి చేసియున్నారు. డిపార్టుమెంట్ కూడా అందరు అంగన్‌వాడీ కార్యకర్తలు బల్క్ ఎస్.ఎం.ఎస్ ను పంపించి సమ్మెను విరమించుకోవలసినదిగా కోరటం జరిగింది. ప్రస్తుతం 53.7% గర్భవతులు రక్తహీనతతో వున్నారు, 29.6% 5 సంవత్సరాల లోపు పిల్లలు బరువు తక్కువగా వున్నారు, 16.1% 5 సంవత్సరాలలోపు పిల్లలు ఎత్తుకు తగిన బరువు లేకుండా (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్–5 ప్రకారంగా) వున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార పంపిణీలో జరుగుతున్న అంతరాయం వలన వీరి ఆరోగ్య మరియు పోషణ స్థాయిలు దిగజారి హైరిస్క్ గ్రూప్‌లో పడే ప్రమాదం వున్నది. మీరు సమ్మె నోటీసు ఇచ్చి ఉన్నారు. దీన్ని పరిష్కరించుకొని ప్రభుత్వం వారు మీ సంఘము యొక్క సభ్యులతో పలుసార్లు చర్చించి ముఖ్యమైన కోరికలకు ప్రాథమికముగా ఆమోదం తెలిపియున్నారు. ప్రభుత్వం మిగిలిన కోరికలను పరిష్కరించుటకు ప్రయత్నములు చేయుచున్నప్పటికీ, మీరు మీ యొక్క ఉద్యోగ బాధ్యతలను విస్మరించి విధులకు రావటం లేదు. కావున జిల్లా పరిపాలన అధికారిగా మీకు విజ్ఞప్తి చేయడం ఏమనగా మీ న్యాయమైన కోర్కెలన్నీ ప్రభుత్వం పరిష్కరించడానికి కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే ప్రభుత్వం చాలా డిమాండ్లను పరిష్కరించిందని గుర్తించుకోవలసినదిగా అభ్యర్థిస్తున్నాము. అలాగే ఈ సమ్మె వల్ల బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాము. గర్భవతులు మరియు పిల్లల ఆరోగ్య మరియు పోషణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాము మరియు జనవరి 5, 2024 లోగా విధులకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము. ఒకవేళ సమ్మె విరమింప చేయని యెడల ప్రభుత్వ నియమ నిబంధనల అనుసరించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలియచేయటమైనది.

ఇట్లు
జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, వై.యస్.ఆర్. జిల్లా